## నెల్లూరు రూరల్ ఓటు వేసిన విజయసాయిరెడ్డి



**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గం కొండయపాలెం, 191 పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అతనితో పాటుగా ఆయన సతీమణి సునందరెడ్డి, కుమార్తె నేహారెడ్డి, తల్లి సుజాతమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు వేసిన విపిఆర్ దంపతులు



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త - వైద్యం :** నగరంలో ఉన్న ఎస్ఆర్కె స్కూల్ పోటింగ్ బూత్‌లో రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన మితిమీరి పోయిందని, ఈ తరుణంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాల్సిన సమయం అసన్నమైందన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం కావాలంటే అది టిడిపికే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు వేసి రామరాజ్యానికి స్వాగతం పలకాలని కోరారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు రూరల్,మే 13,ప్రభాతవార్త:** రూరల్ లోని చింతారెడ్డిపాలెం 12వ డివిజన్లో మూతు నెంబర్ 258లో జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి ఆనం అరుణమ్మ,డిసిసిబి మాజీ చైర్మన్ ఆనంద్ విజయ్ కుమార్ రెడ్డి,ఆనం కార్తికేయ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్ స్రవంతిజయవర్ధన్ దంపతులు



**నెల్లూరు కార్పొరేషన్,మే 13,ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 36వ డివిజన్ ఫత్తేఖాన్ పేట 113 వ బూత్ పోలింగ్ కేంద్రంలో నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి,భర్త జయవర్ధన్‌లు ఓటు హక్కును విని యోగించుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించవలసినదిగా కోరారు.

## ఓటు వేసిన కమిషనర్ వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్,మే 13,ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు సిటీ-117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి,కార్పొరేషన్ వికాస్ మర్మత్ స్థానిక డి.కె మహిళా కళాశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రంలో సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనంతరం నియోజకవర్గం పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## ఓటు వేసిన నారాయణ



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త - వైద్యం :** తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరం రామలింగాపురంలోని 166 పోలింగ్ బూత్‌లో నారాయణ ఓటు వేశారు. బూత్‌లో పోలింగ్ సరళిని అధికారులని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నా ఓటు హక్కును 166వ బూత్‌లో వినియోగించుకున్నానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఆదాల



**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని శ్రీ కస్తూరి దేవి బాలికల ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును నెల్లూరు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఆయన ఆదాల వింధ్యావలమ్మ, కుమార్తె ఆదాల హిమబిందు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి




**నెల్లూరు రూరల్,మే 13,ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని 16వ డివిజన్ కృష్ణ చైతన్య స్కూల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఆయనతో పాటు వైసీపీ నాయకులు స్థానిక కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి వైసీపీ స్థానిక వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కాకాణి



**పొదలకూరు, మే 13, ప్రభాతవార్త :** 2024 ఎన్నికల భాగంగా సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, తోడేరు గ్రామంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాధారణ వ్యక్తి లాగా క్యూలైన్‌లో నిలబడి సతిసమేతంగా ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్



**నెల్లూరు అర్బన్, మే 13, ప్రభాతవార్త :** 2024 ఎన్నికల భాగంగా నెల్లూరు నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరి నారాయణన్ దంప తులు తమ ఓటు హక్కు విని యో గించుకున్నారు. సాధారణ వ్యక్తి లాగా క్యూలైన్‌లో నిలబ డి సతిసమేతంగా ఓటు హక్కుని వినియోగించుకున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### జిల్లాలో సుమారుగా 75 శాతానికి పైగా పోలింగ్
### ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు
### డీకేడబ్ల్యూ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్





**నెల్లూరు అర్బన్, మే 13, ప్రభాతవార్త** 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సోమవారం ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. ఉదయం నుంచి అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 9.51 శాతం, 11 గంటలకు 23.77 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 42.38 శాతం, మూడు గంటలకు 58.14 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 69.95శాతంగా పోలింగ్‌నమోదైంది. సా యంత్రం 6 గంటల తరువాత కూడా పెద్ద ఎత్తున ఓటర్లు ఓటేసేందుకు క్యూలైన్లువేచి ఉన్నారు. సా యంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు హక్కు కల్పించారు.

**కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్...**

జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, వెబ్ కాస్టింగ్ ద్వారా నెల్లూరు మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. సాయంత్రం వరకు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, సకాలంలో ఇబ్బందులు పరిష్కరించి పోలింగ్ ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. సాయంత్రం 6 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు.

– డీకే డబ్ల్యూ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్, పలువురు ప్రముఖులు

నెల్లూరు డీకేడబ్ల్యూ కళాశాలలో కలెక్టర్ హరి నారాయణన్ దంపతులు ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. జిల్లాలో పలువురు ప్రముఖులు క్యూలైన్లలో నిల్చుని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పొదలకూరు మండలం తోడేరులో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు మాగుంట లేఔట్‌లోని ఎస్ఆర్కె హైస్కూల్‌లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి, కొండాయపాలెంగేట్ సెంటర్‌లోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో విజయసాయి రెడ్డి, అల్లిపురంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి ఇంకా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## నెల్లూరు క్లిన్ స్వీప్ చేస్తాం



**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం, దాని పరిధిలోని ఏడు అసెంబ్లీ సీట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని పార్టీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం పార్టీ నాయకులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఖలీల్ అహ్మద్, బీదా మస్తాన్ రావు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో అత్యధిక ఓటు శాతం నమోదు అయ్యిందని, అధిక శాతం ఓటింగ్ నమోదు అయితే ప్రభుత్వానికి వ్యతిరేకం అని చెప్తున్నారు. కానీ అది నిజం కాదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 87 శాతం మందికి పైగా సంక్షేమ పథకాలు అందుకున్నారని, వారంతా వైఎస్ఆర్‌సిపికి ఓటు వేశారని చెప్పారు. టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డబ్బుతోనే రాజకీయం చేయాలని చూసారని చెప్పారు. పార్లమెంటులోని వివిధ నియోజకవర్గాలలో 100కి 100 శాతంకి పైగా డబ్బు పంచారు. కానీ ఓటింగ్ శాతం 60కి మించలేదు అని టిడిపి వారే అంటున్నారన్నారు. జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నామని, అన్ని విధాలుగా జిల్లాను అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్‌సిపి సిటి నియోజకవర్గంలో ఓడిపోతారని మొదటిలో అనుమనం వ్యక్తం అయిన నెల్లూరు సిటీ అభ్యర్థి ఖలీల్, నారాయణ మీద గెలవబోతున్నారని చెప్పారు. కోవూరు, నెల్లూరు సిటీ నియోజకవర్గాల్లో ఓటర్లకు 100కి 100 శాతం డబ్బులు పంచారు. కానీ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబోతున్నానని స్పష్టం చేశారు. జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం అందరం కలిసి పనిచేశారని కొనియాడారు. నెల్లూరు జిల్లాలో ఇంత శాతం ఓటింగ్ రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలు మళ్ళీ తీసుకోవాలనే ఉద్దేశ్యంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్ళీ గెలిపించుకోబోతున్నారని చెప్పారు. నెల్లూరులో రౌడీయిజాన్ని అణగదొక్కుతామని చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రూప్ కుమార్ యాదవ్ రౌడీయిజం సహించబోమని స్పష్టం చేశారు. మాజీ మంత్రి నారాయణ ఆటలు ఇక సాగవని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉత్సాహంగా అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలుతోనే ప్రజలు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో 2019 కన్నా అత్యధిక మెజారిటీతో గెలుస్తామని తెలిపారు. విజయసాయి రెడ్డి వచ్చాక జిల్లాలో వైసిపి పార్టీలో కొత్త ఉత్సాహం వచ్చిందని చెప్పారు.

## ఈదగాలిలో ఉద్రిక్తతల వాతావరణం



**వెంకటాచలం మే 13 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల పోలింగ్‌లో వెంకటాచలం మండలం ఈదగాలిలో ఉద్రికత్తం వాతవారణం చోటుచేసుకుంది,ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు వాగ్వి వివాదం,తోపులాటల మధ్య ఎన్నికల అధికారులు,పోలింగ్ సిబ్బంది,భయభ్రాంతులకు గురైనారు.ఈదగాలి పాటి మీద ఉన్న పోలింగ్ కేంద్ర వద్ద సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి ఎన్నికలసరళీని పరిశీలించేందు పాటి మీద వద్ద ఉన్న పోలింగ్ కేంద్రానికి చేరుకు న్నారు.ఈదగాలి ఎంపీటిసి సభ్యులు,వైసిపి నాయకులు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి కూడ పోలింగ్ కేంద్రంలో ఉన్నారు.సోమిరెడ్డి,వేమారెడ్డి రఘునందన్‌రెడ్డిని బయటకు పంపాలని తెలపడంతో సోమిరెడ్డి, వేమారెడ్డిల మధ్య వివాదం చేలరేగింది,ఒకరిపై ఒకరు, నువ్వా,నేనా,తెల్చుకుందాంరా,అంటు సవాలకు దిగారు.పోలింగ్ అదికారులు పోలీసులకు సమాచరం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని ఇరువర్గాలను చెదరగోట్టి పరిస్దితిని సద్దు ము ణిగించారు. దీంతో పోలింగ్ అదికారులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు

## వింజమూరు మండలంలో 77.12శాతం పోలింగ్




**వింజమూరు,మే13,ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో 77.12శాతంగా పోలింగ్ నమోదైందని తహశిల్దారు కృష్ణారెడ్డి తెలిపారు. మండలంలో 12 పంచాయతీల్లో కొన్నిచోట్ల స్వల్ప వివాదాలు తలెత్తగా పోలీసులు వెంటనే కలుగజేసుకొని సర్ధుబాటుచేసి పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. తెలుగుదేశం,జనసేన,బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ తమ కుటుంబసభ్యులతో కలిసి వింజమూరులోని హైస్కూల్లో తన ఓటును వినియోగించుకున్నారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మండలంలో ఊటుకూరులో పోలింగ్‌సరళిని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.


## బ్రాహ్మణపల్లిలో ఓటుహక్కును వినియోగించుకున్న మేకపాటి



**ఆత్మకూరు,మే13,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గపరిధిలోని స్వగ్రామమైన మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో సోమవారం స్థానిక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి తన ఓటుహక్కును వినియోగిం చుకున్నారు.నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి కుటుంబ సభ్యులు ఈ పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం అభ్యర్థి విక్రమ్‌రెడ్డి మర్రిపాడు మండలంలోని కేతుగుంట, పొంగూరు కండ్రిక, నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు.

## కావలి ప్రాంతంలో మొరాయించిన ఈవియంలు...పలుచోట్ల ఘర్షణలు





**కావలి, మే 13 ప్రభాతవార్త** సోమవారం పోలింగ్ కేంద్రాలలో పలుచోట్ల ఈవియంలు మొరాయిం చాయి. కావలి పట్టణంలో దాదాపు పది సెంటర్లలో ఈవియంలు పనిచేయలేదు. దాదాపు అర్ధగంట పాటు పోలింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. తర్వాత కొన్ని చోట్ల వేరే ఈవియంలు ఏర్పాటు చేయడం, మరి కొన్ని చోట్ల ఈవియంలు సరిచేసి పోలింగ్‌ను నిర్వహించారు. కావలి పట్టణంలో, నియోజకవర్గంలోని గ్రామాలలో పలు చోట్ల వైసిపి, టిడిపి పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య చిన్నపాటి ఘర్షణలు, తోపులాటలు జరిగాయి. నియోజకవర్గంలోని అల్లూరులో పోలీసులు లాఠీచార్జ్ చేసి జనాన్ని తరిమారు. అలాగే కావలి ముసునూరులో ఘర్షణ, తోపులాట పోలీసులు రంగ ప్రవేశం చేసి తరిమేయడం జరిగింది. ఈసారి యువత ఎక్కువగా ఓటు వినియోగించుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. చివరి దాకా ఓటరు బయటపడకుండా పోలింగ్ సమయంలో ఎక్కువ శాతం మంది ఓటు ఎవరికి వేశామన్నది చెప్పడం కొసమెరుపు. ఈసారి పోలింగ్ బూత్‌ల వద్ద కావాల్సినంత మంది పోలీసులను నియమించకపోవడం జరిగింది. ఒక్కొక్క బూత్ వద్ద ఒక్క కానిస్టేబుల్‌ని మాత్రమే నియమించడంతో బందోబస్తు చర్యల్ని సక్రమంగా నిర్వహించలేకపోయారు. ఫిర్యాదులు చోటుచేసుకున్న సమాచారం మేరకే ఆ ప్రాంతానికి పోలీసులు హుటాహుటిన రావడం బూత్‌ల వద్ద వున్న జనాన్ని తరిమివేయడం జరిగింది. కావలి పట్టణంలో ఎక్కువ ఫిర్యాదులు పాతవూరు పోలింగ్ బూత్‌ల వద్ద వచ్చాయి. జిల్లా ఎస్పీకి ఆ ప్రాంతాల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వెళ్లాయి. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిలు ఎవరికి ఎవరు తక్కువ కాదన్నట్లుగా పోలింగ్ బూత్‌ల్ని పరిశీలించారు. ఫిర్యాదులు వస్తున్నాయంటే అక్కడికి ఈ నేతలు చేరుకుంటున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం ఓటర్లు ఎక్కువగా తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మధ్యాహ్నం పూట ఓటర్ల కోసం పోలింగ్ బూత్‌లు నిరీక్షించాయి.ఓటర్లు లేరు త్వరగా వచ్చి ఓట్లు వేసుకొని వెళ్లాలంటూ మాద్యమాలలో ఎప్పటికప్పుడు ప్రచారం సాగింది.

పలు చోట్ల ఘర్షణలపై కేసులు... కావలి పట్టణ ముసునూరులో పోలింగ్ బూత్ వద్ద జరిగిన ఘర్షణలో టిడిపి, వైసిపిలపై కేసులు నమోదు చేసినట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. అలాగే తుమ్మలపెంటలో వైసిపి కార్యకర్తల్ని టిడిపి కార్యకర్తలు దాడి చేశారని కేసు నమోదు చేశారని తెలిపారు. అల్లూరులో టిడిపి కార్యకర్తలపై వైసిపి కార్యకర్తలు దాడులు చేశారని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో చిన్నచిన్న ఘర్షణలు, వివాదాలు తప్ప పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు.

NOTHING LIKE VOTING
I VOTE FOR SURE

ఎన్నికల పర్వం
దేశానికి గర్వం
లోక్ సభ ఎన్నికలు 2024

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

MAY 13





























ఫోటోలు నందా మాల్యాద్రి

## బోగోలులో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్



బిట్రగుంట, మే 13 ప్రభాతవార్త : బోగోలు మండలంలో సోమవారం జరిగిన శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 52 పోలింగ్ కేంద్రాలలో ఉదయం 7 గంటల నుండే ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు బారులుతీరారు. ఎండను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఓటింగ్ పాల్గొనడం ఈ సారి విశేషం. పలు పోలింగ్ కేంద్రాలలో అరకొర సౌకర్యాలు కలిగి వుండటంతో ఓటర్లు వేసవికి ఇబ్బందులు పడ్డారు. పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ తన సతీమణితో బోగోలులోని మండల పరిషత్ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం మండలంలో జరుగుతున్న ఓటింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కావలి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ కూడా పర్యటించి ఓటింగ్ సరళిపై ఆరా తీశారు. తెల్లగుంట గ్రామంలో పోలింగ్‌కు కూత వేటు దూరంలో కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నా వాటిని నియంత్రించడంలో అధికారులు వైఫల్యం చెందారు. పలుచోట్ల మద్యం పంపిణీ చేసి ఓటర్లకు ఎరచూపారు. తీర ప్రాంతాలలో ఓటింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ యంత్రాంగాలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.

## చెదురుమొదురు సంఘటనలు మినహా కావలి రూరల్ మండలంలో పోలింగ్ ప్రశాంతం



**కావలి రూరల్, మే 13 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలంలో సోమవారం ఎంపి, ఎమ్మెల్యేలకు జరిగిన ఎన్నికలు సంబంధించి చెదురుమొదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్‌కు ఎటువంటి అవాంతరాలు జరగకుండా కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు గౌడ్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా వుండటంతో ఉదయం 7 గంటలకే పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు బారులు తీరారు. క్యూలైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం సాయంత్రం 6 గంటల తర్వాత ఎవరిని కూడా పోలింగ్ బూత్‌లోకి ఓటు వేయడానికి వెళ్ళనీయలేదు. పోలింగ్ బూత్‌లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. కొన్ని సమస్యాత్మక పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలోని గురుకుల పాఠశాలలో వైసిపి నాయకులు, టిడిపి నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాట దాడికి దారితీసింది. ఈ ఇరు పార్టీల నాయకులు కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ సంఘటన మినహా రూరల్ మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## తుమ్మలపెంటలో ఇరువర్గాల మధ్య దాడులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు

**కావలి రూరల్, మే 13 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం మొర్లవారిపాళెం గ్రామానికి చెందిన జంపాని నాగేశ్వరరావు, జంపాని ప్రసాద్, మురళికృష్ణ, మొర్ల సురేష్, జంపాని మల్లికార్జున, జంపాని తిరుపతి, బయ్యా కొండలు సోమవారం తుమ్మలపెంట గ్రామ సమీపాన వున్న గురుకుల పాఠశాల దగ్గర చెట్టు నీడలో నిలబడ్డారు. ఆ సమయంలో మొర్లవారిపాళెం గ్రామానికి చెందిన టిడిపి నేతలు జంపాని వెంకయ్య, జంపాని వినోద్, మొర్ల సురేష్, మొర్ల అశోక్, తాతా రఘురామయ్యలు, తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఆవుల రామకృష్ణ, వాయిల లక్ష్మయ్య, కాటంగారి జయరాం, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల గోవిందు, వాయిల బాబు, వాయిల సుధ, చెంచంగారి శ్రీను, ఆవుల యాకోబు, ఆవుల శివకుమార్, వాయిల ఇమ్మానియేలు అడ్డగించి వారిని కొట్టడంతో దెబ్బలు తగిలినట్లు కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసుకోవడం జరిగింది. ఈ సమాచారం మేరకు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎక్కడ విద్యుత్ అంతరాయం లేదు



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త – వైద్యం :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 2492 అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడలేదని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ తెలిపారు. సోమవారం విజయన్ నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న ఎస్ఆర్‌కె స్కూల్ పోలింగ్ బూత్‌లో ఆయన ఓటును వినియోగించుకున్నారు. ఓటు వేయడమే కాకుండా పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా కష్టపడి పని చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు



**మనుబోలు, మే 13, ప్రభాతవార్త :** మనుబోలులో 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ఈవీఎంలు మొరాయించడంతో మండలంలోని వెంకన్నపాలెం, గురివిందపూడి, వీరంపల్లి మరికొన్ని గ్రామాల్లో రాత్రి 8గంటల వరకు పోలింగ్ కొనసాగింది. సుమారు 70 శాతం పోలింగ్ నమోదైనట్లు సమాచారం. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి ఓటర్లు బారులు తీరారు. ఇతర రాష్ట్రాల్లో ఇతర పట్టణాల్లో ఉన్న వారిని కూడా పిలిపించి ఓట్లు వేయించడం విశేషం. ఎస్సై అజయ్‌కుమార్ పర్యవేక్షణలో కొమ్మలపూడి, కాగితాలపూడిలో చిన్నపాటి గొడవలను అణిచివేశారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు, వైకాపా సర్వేపల్లి అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తిరుపతిపార్లమెంటు వైకాపా ఎంపీ అభ్యర్థి గురుమూర్తి మధ్యాహ్నం మనుబోలు హైస్కూల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు పోలింగ్ కేంద్రానికి విచ్చేశారు. సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఎన్నికలు ముగిసిన తరువాత పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ పార్టీ నాయకులతో సమీక్షించి వెళ్ళారు. అటు వైకాపా నాయకులు, ఇటు దేశం నాయకులు తమకు ఓట్లు పడ్డాయని, తమకు మెజార్టీ వస్తుందని ధీమావ్యక్తం చేశారు. ఎలాంటి ఘర్షణలు, గొడవలు లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన నేతలు.

**కలిగిరి, మే13, ప్రభాత వార్త;** సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ పలువురు నేతలు పోలింగ్ సరళిని పరిశీలించారు. సోమవారం జరిగిన ఎన్నికల సందర్బంగా టిడిపి యంపి అబ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలిగిరి మండలంలో పర్యటించిమండలంలోజరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు. అదేవిదంగా యంఎల్‌ఏమేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీయంఎల్‌ఏ ఒంటేరు వేణుగోపాలరెడిడ్డి, బొల్లినేని వెంకట రామారావు తదితరులు ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఉదయగిరి తెలుగుదేశంపార్టీ అబ్యర్ధి కాకర్లసురేష్ మండలంలో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు. వైసిపి అబ్యర్ధి రాజగోపాలరెడ్డి తనయుడు అభినవ రెడ్డి సైతం ఓటింగ్ పరళిని పరిశీలించి తమ నాయకులకు పలు సూచనలు అందజేశారు.

# కలిగిరి మండలంలో ప్రశాంతంగా పోలింగ్





**కలిగిరి,మే13, ప్రభాతవార్త;** చిన్నపాటి చెదురుమదురు సంఘటనలు తప్ప కలిగిరి మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగాముగిశాయి. కలిగిరి మండలంలో మొత్తం సుమారు 53 పోలింగ్ బూతులు ఉండగా అన్ని పోలింగ్ బైతులు ఉదయం 7గంటలనుండి పనిచేయ సాగాయి. అదేస్థాయితో ఓటర్లుకూడా ఉదయం 6.30గంటలనుండి ఓటుకోసం బుతలకు వచ్చి క్యూ లైన్లు నిండిపోయాయి. ఓటర్లు వచ్చి పోలింగ్ ప్రారంభమైనా ఇవియంలో చాలా చోట్ల మొరాయించాయి. ఈ క్రమంలోకలిగిరిలోని ఒక బూతులో, తూ ర్పుగుడ్లదొనలోని పోలింగ్‌కేంద్రములో ఇవియంలు మొరాయించడంతో ఆలస్యంగా ఓటింగ్ ప్రారంభమైంది. దీనితో తూర్పుగుడ్లదొనలో ఓటర్లు అదికారులతో కొంత వాగ్వివాదానికి దిగగా మొబైల్ పోలీసులు ఇరువురికి సర్దిచెప్పి ఓటింగ్ సజావుగా జరిగేందుకు కృషి చేశారు. వెలగపాడులో దొంగోటుకు పాల్పడిన వ్యక్తిని గుర్తించి బయటకు పంపారు. చిన్న అన్నలూరు పోలింగ్ బూతులో 7మందికి ఎన్నికలు అధికారులు ఓటర్ స్లిప్పులు అందజేసినా ఓటర్లిష్టులో పేరులేదని ఓటు వేయలేకపోయారు. ఇక మండలంలోని అన్ని చోట్ల ఓటింగ్ సరళి గంట గంటకూ పెరుగుతూ వచ్చింది. మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో ఓన్నికలు ప్రశాంతంగా జరగడంతో అటు అదికారులు, ఇటు ఇరు పార్టీనాయకులు ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో మొత్తం ఓటర్లు 37502మంది ఉండగా అందులో పురుషులు 18582, స్త్రీలు 18917 మంది ఉన్నారు.

# 7 గంటలకే బారులు తీరిన ఓటర్లు



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పంచాయతీ ఆఫీస్, లేగుంటపాడు, ఇనమడుగు, వేగూరు, తదితర ప్రాంతాల్లో ఉదయం 7 గంటలకే ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఎన్నికల అధికారులు పోలింగ్‌ను ప్రారంభించారు. చదురుముదురు సంఘటనలు తప్ప మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఆశించిన మేర పోలీసులు లేకపోవడంతో మండలంలో పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ ఆశించిన మేర అమలు కాలేదు. కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు సెక్టోరియల్ అధికారులు వారికి కేటాయించిన రూట్లలో తిరుగుతూ ఓటర్లను అప్రమత్తం చేశారు. ఎక్కడా కూడా ఈవీఎంలు మొరాయించడం, పోలింగ్ ప్రక్రియ ఆగిపోవడం వంటి సంఘటనలు చోటు చేసుకోలేదు. స్థానిక 126 పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్‌కు ఈవీఎంలు సహకరించకపోవడంతో వెంటనే పోలింగ్ అధికారులు ఆ విషయాన్ని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే యుద్ధప్రాతిపదికన ఈవీఎం ఇంజనీర్లు తగు చర్యలు తీసుకున్నారు. పడుగుపాడు ప్రాంతంలో పోలింగ్ సందర్భంగా అధికార వైసీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు రాళ్లు రువ్వుకోవడంతో కొంతసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. సకాలంలో మొబైల్ టీమ్ స్పందించడంతో ఇరువర్గాలు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో పోలింగ్ కేంద్రంకు 100 మీటర్ల వరకు ఎవరు రాకుండా పోలీసులు తగు చర్యలు చేపట్టారు.

# సీతారామపురంలో ప్రశాంతంగా పోలింగ్

**సీతారామపురం మే 13 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలో కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంత వాతావరణంలో సోమవారం పోలింగ్ జరిగింది. బసినేనిపల్లి, సింగారెడ్డిపల్లి,గుండుపల్లి, పంచాయితీలలో కొద్దిగా తోపులాటలు మిగితా మండలంలోని అన్ని పంచాయితీలలో ప్రశాంత వాతరణంలో వర్షాం కారణంగా 6 గంటలకు ముగియాల్సి న పోలింగ్ సమయాన్ని 7.30 వరకు ఎన్నికల కమీషన్ సమయాన్ని వెచ్చించారు. పలు చోట్ల విద్యుత్ అంతరాయం వల్ల జనరేటర్లు తెచ్చుకొని పోలింగ్ నిర్వహించారు. ఉదయగిరి వైకాపా అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మండలంలోని అన్ని బూత్‌లు పర్యటించారు. ప్రజలు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# రాపూరు మండలంలో ప్రశాంతంగా 76.5 శాతం పోలింగ్





**రాపూరు, మే13ప్రభాతవార్త :** రాపూరు మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని మొత్తం 51 పోలింగ్ కేంద్రాల పరిధిలో స్త్రీలు 19.713 మంది, పురుషులు 20,516 మంది, ట్రాన్స్‌జెండర్ 1 చొప్పున మొత్తం 40,230 మంది ఓటర్లు వుండగా ఇందులో 15,377 మంది స్త్రీలు, 15400 మంది పురుషులు తమఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 30,777 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడంతో మండలంలో 76.5 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. మండలంలో అత్యధికంగా బూత్ నెం93లో 89 శాతం ఓటింగ్ నమొదు కాగా అత్యల్పంగా రాపూరులోని బూత్ నెం.59 శాతం ఓటింగ్ నమెదు అయ్యింది. ఎండలు ఎక్కువగా వుండటంతో ఉదయం 6 గంటల నుండే ఓటర్లు ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఈ పర్యాయం సిబ్బందికి, ఓటర్లకు మంచినీరు, వీల్‌చెయిర్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. మండలంలో చిన్న,చిన్న వివదాలు మినహా ఎన్నికలు మొత్తం ప్రశాంతంగా జరిగాయి, ఉదయం నుండి తహశిల్దార్ వెంకటస్వామి, యంపీడీఓ గంగయ్యలు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పర్యటిస్తూ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రీలు పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి వివాదాలు, తలెత్తకుండా భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించారు. మండలంలో జరుగతున్న పోలింగ్ సరళిని తెలుగుదేశం పార్టీఅభ్యర్ది కురుగోండ్ల రామకృష్ణ, వైసిపి అభ్యర్ది నేదురుమల్లి రాంకుమర్ రెడ్డి, తిరుపతి బిజేపి యంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు, లు పర్యవేక్షించారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఉద్రుతంగా సాగిన పోలింగ్ ....మొరాయించిన ఈవీఎంలు..





**వరికుంటపాడు, మే13, ప్రభాతవార్త :** సాధరణ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ మండలంలోత చాలా చోట్ల ఉదృత వాతావరకణం లో, తోపులాటల మధ్య జరిగింది. స్థానిక వరికుంట పాడు జెడ్పి ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన 88,89 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో సుమారు గంటకు పైగా అలస్యంతో ఓటింగ్ ప్రారంభమైంది. అలాగే నల్లబోతులవారిపలి 96 పోలింగ్ లో సైతం ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభం కాగా ఓటు వేసేందుకు వచ్చిన వికలాంగుడి ఓటర్ స్లిప్ ఉన్నప్పటికి గుర్తింపు కార్డు లేదని సిబ్బంది ఆపడంతో అతను అక్కడే కూర్చొండిపోయారు. తోటలచెరువుపల్లి గ్రామంలో వైకాపా, టీడీపీ నేతల మధ్య తోపులాట చోటు చేసుకోగా ,పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ ను కొనసాగించారు. జడదేవి గ్రామంలో సైతం వైకాపా, టీడీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోగా వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి రీ పోలింగ్ పెట్టాలనీ కోరారు. నార్త్ కొండాయపాళెం గ్రామంలో సైతం ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విరువూరు గ్రామ పోలింగ్ కేంద్రం వద్ద సైతం ఇరువర్గాలు వాదనలకు దిగారు. అలాగే తిమ్మారెడ్డిపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం 79 లో వర్షం పడడంతో ఓటర్లు చల్లాచదురు కాగా ,వర్షం తగ్గగానే సమయం దాటిపోయింది అంటూ ఎన్నికల సిబ్బంది గేట్లు మూయగా ఓటు వేయడానికి వచ్చి చాలా మంది ఓటర్లు చాలా సమయం గేటు భయటే వేచి చూడగా ,విషయం తెలుసుకున్న వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ,నియోజకవర్గ బూత్ ఏజెంట్ మేకపాటి అభినవ్ రెడ్డి లు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి సంబందిత ఎన్నికల అధికారితో చాలా సమయం పాటు చర్చించడం, పోలింగ్ బూత్ లోనే ఉండడంతో సమాచారం అందుకున్న మండల తెలుగుదేశం పార్టీ నేతలు అక్కడికి వచ్చి సిఐ తో వాగ్వాదానికి దిగారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని వెంటనే బయటకు పంపాలనీ లేకపోతే ఇక్కడే బయటాయిస్తామనీ తెలుపగా సిఐ నచ్చచెప్పి ఎమ్మెల్యే అభ్యర్థిని పోలింగ్ కేంద్రం నుండి బయటకు పంపారు. ఆపై టీడీపీ నేతలు వెనుతిరిగారు. అలాగే రామదేవులపాడు పోలింగ్ బూత్ లో మహిళ మరో చోట ఓటు వేసి ఇక్కడ ఓటు వేస్తున్నారంటూ వైకాపా నేతలు అభ్యంతరం తెలుపుగా చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. అలాగే తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో సైతం రెండు వర్గాలు వాగ్వాదం చేసుకోగా వైకాపా నేతలు పోలింగ్ కేంద్రం భయట బయటాయించి నిరసన తెలుపుగా ,ఆపై సిఐ నచ్చచెప్పడంతో నిరసన ను విరమించారు. ఇలా ప్రతి పోలింగ్ కేంద్రంలో చిన్న చిన్న వాదనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల నిర్వహణలో పూర్తి గా అధికారులు విఫలమయ్యారనే విమర్శలు ఓటర్లు చేస్తుండడం గమన్హారం..

## ఓటు హక్కు వినియోగించుకున్న కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి



**కావలి, మే 13 ప్రభాతవార్త** కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి) ముసునూరులోని జెడ్పీ హైస్కూలులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన పోలింగ్ బూత్ బయటకు వచ్చి ఓటు వేసిన వేలును చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు బారులు తీరి పోలింగ్ బూత్ దగ్గర నిలబడటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వంపై వున్న కసి ఓటర్లలో స్పష్టంగా కనపడుతుందన్నారు. రాష్ట్రంలో 160కు పైగా సీట్లు కూటమి సాధిస్తుందని ఆయన తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కావలి ఎమ్మెల్యే అభ్యర్థి కుటుంబ సభ్యులు



**కావలి, మే 13 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో సోమవారం కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన సతీమణి ఆదిలక్ష్మి, కుమా రుడు బాలసాకేత్‌రెడ్డి, కోడలు మహిమ, అల్లుడు అఖిలేష్‌రెడ్డి, కుమార్తె సంహితారెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు కుటుంబ సభ్యులంతా పోలింగ్ బూత్ బయటకు వచ్చి అందరు ఒక్కసారిగా ఓటు వేసిన వేలు చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## స్వగ్రామంలో ఓటు వేసిన సోమిరెడ్డి



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త – వైద్యం** తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గం తన స్వగ్రామమైన అల్లిపురంలో అయినా ఓటు వేశారు.

## ఓటు వేసిన అబ్దుల్ అజీజ్ కుటుంబం



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ తన కుటుంబం సభ్యులతో కలిసి సోమవారం నగరం రామలింగాపురంలోని 18వ డివిజను, 166 పోలింగ్ బూత్ ఓటు వేశారు. బూత్‌లో పోలింగ్ సరళిని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అజీజ్ మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంలో పార్లవమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో నా ఓటు హక్కును 166వ బూత్‌లో వినియోగించుకున్నానని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఎందుకంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందన్నారు. తదుపరి అజీజ్ నగరంలోని పలు పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్‌ను పరిశీలించారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలించిన విపిఆర్



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త – వైద్యం :** రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా పరిశీలించారు. నెల్లూరు నగరంలోని కపాడిపాలెంలోని పింక్ పోలింగ్ కేంద్రం, జెండా వీధి, నెల్లూరు రూరల్ పరిధిలోని డికేడబ్ల్యూ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ సరళిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన ఆదాల



**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త** రూరల్ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ బూత్‌లను ఆదివారం వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతుల దగ్గర జరుగుతున్న ఓటింగ్ శాతం వివరాలను, వైసిపి స్థానిక నేతలతో అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల జరిగిన విధానాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అనిల్ కుమార్ యాదవ్



**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని కొండాయపాలెం 191 పోలింగ్ కేంద్రంలో నగర ఎమ్మెల్యే నర్సారా వుపేట ఎంపి అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్,మే 13,ప్రభాతవార్త:** నెల్లూరు నగర నియోజకవర్గంలోని జెండా వీధి పి.ఎస్ .ఎస్.ఎమ్ హై స్కూల్ బూత్ నెం బర్ 244 లో నెల్లూరు నగర వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అభ్యర్థి ఎండి.ఖలీల్ అహ్మద్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## దగదర్తిలో ఓటు హక్కు వినియోగించుకున్న మాలేపాటి



కావలి, మే 13 ప్రభాతవార్త దగదర్తి గ్రామ 238వ పోలింగ్ బూత్‌లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేసినట్లు వేలు చూపించారు. దగదర్తి మండలంలో ఆయన టిడిపి నేతలతో పలు పోలింగ్ బూత్‌ల్ని, ఓటర్ల సౌకర్యాలను పరిశీలించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కావలి ఆర్డీవో దంపతులు



**కావలి, మే 13 ప్రభాతవార్త** కావలి పట్టణం ఫారెస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో సోమవారం కావలి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.శీనా నాయక్ దంపతులు ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ బూత్ ఆవరణలో ఓటు వేసినట్లు ఆర్డీవో దంపతులు వేలు చూపిస్తూ అందరు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

## ఓటు వేసిన తడకపల్లి దంపతులు



నెల్లూరు, మే 13, ప్రభాతవవార్త – వైద్యం : నెల్లూరు రూరల్ బాలాజీ నగర్ పరిధిలోని 222 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తడకపల్లి సుధారాణి, రవీంద్రబాబులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలన్న యువత భవిష్యత్తు బాగుండాలన్న ఓటును తప్పనిసరిగా వేయాలన్నారు. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి చెందాలన్న టిడిపి అధికారంలోకి రావాలన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన పొంగూరు



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త – వైద్యం** : తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ మూలాపేటలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి మూలాపేటలోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక అధికారులు, ఎన్నికల ఏజెంట్లను అడిగి పోలింగ్ సరళి ఎలా ఉంది..? ఓటర్లకు అందుబాటులో ఉంచిన ఏర్పాట్లుపై ఆయన ఆరా తీశారు. ఎన్నికలు సజావుగా సాగాలని, ఎక్కువ శాతం పోలింగ్ నమోదు కావాలని నారాయణ ఆకాంక్షించారు.

## స్వల్ప ఉద్రిక్తతల నడుమ పోలింగ్



**వెంకటాచలం మే 13 ప్రభాతవార్త** వెంకటాచలం మండలంలో పోలింగ్ వైసిపి,టిడిపి,నాయకులు మధ్య తోపులాటలు,ఒకరిపై మురోకరు ఘర్షణలు స్వల్ప గాయలు మధ్య పోలింగ్ నిర్వహించారు.ఉదయం 7 గంటలు నుంచి అదిక సంఖ్యలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. ఈదగాలి ,ఇడిమేపల్లి,పూడిపర్తి,గ్రామాల్లో ఈవీఎంల మోరించడంతో పోలింగ్ అలస్యంగా జరిగింది.వెంకటాచలంలో ఓటు విషయంపై ఏర్పిడిన వివాదం ఇరు వర్గాలు మధ్య ఘర్షణకు దారిసింది,వైసిపి,టిడిపి,కి చెందిన నాయకులకు కాలు,చెయ్యి,విరిగాయి,ఒకరిపై ఒకరు కుర్చిలు,వాటర్ క్యాన్లతో దాడి చేసుకున్నారు.దాడి విషయం తెలుచుకున్న నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరాంజనేయరెడ్డ వెంకటాచలం పోలింగ్ కేంద్రానికి చేరుకోని ఇరు వర్గాలు వారిని చెదరగోట్టి గోడవ సద్దుమణిగించారు.దీంతో మరల పోలింగ్ ప్రశాంతగా జరిగింది.రాత్రి 9 గంటల వరకు ఓటర్లు క్యూలైన్‌లో ఉండి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఉదయగిరిలో భారీ వర్షం



**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఉదయగిరి పట్టణంలో భారీ వర్షం తాకిడికి ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ చేసే హై స్కూల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన షామియానాలు కుప్పకూలిపోయాయి. భారీ వర్షంతో ఓటింగ్ ప్రక్రియ వర్షం ఆగిన తర్వాత మళ్లీ మొదలైంది. వర్ష ప్రభావం వలన సమయాన్ని ఎన్నికల అధికారులు 7.30 గంటల వరకు పొడిగించారు. అనంతరం ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా తరలిరావడం జరిగింది. ఈ క్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసి ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు. రాత్రి తొమ్మిది దాటిన తర్వాత కూడా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు భారీ క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటును వినియోగించుకున్నారు. ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లడమే కాకుండా ఎన్నికల సిబ్బందికి కాస్త ఇబ్బందిగా మారింది. స్ట్రాంగ్ రూమును పర్యవేక్షిస్తున్న ఎన్నికల అధికారులు మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలకు ఈవీఎంల రిసీవింగ్ ప్రాంతానికి మార్చారు. వర్షం కారణంగా విద్యుత్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసిన అధికారులు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతంలో జనరేటర్లతో విద్యుత్తును పునరుద్ధరించారు. భారీ క్యూలైన్‌లో ఉన్న ఓటర్లుకు తినడానికి బిస్కెట్లు, త్రాగునీరు అందించారు. పరిస్థితికి అనుకూలంగా ఏఆర్ఓ నెహ్రూ బాబు సిబ్బందితో సమన్వయం చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఏర్పాట్లను చేశారు. ముఖ్యంగా ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ అనూష తదితరులు తన సిబ్బందితో ఉదయగిరి మండల స్థాయిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రజలకు స్వచ్ఛందంగా ఓటు వేసుకునే హక్కును కల్పించారు.

## ఓటు వేసేందుకు ఉత్సాహం చూపిన వృద్ధులు



**కోవూరు, మే 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం , జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, లేగుంటపాడు, ఇనమడుగు పోలింగ్ కేంద్రాల్లో సోమవారం 75 ఏళ్ల దాటిన వృద్ధులు సైతం శరీరం సహకరించకపోయినా వీల్‌చైర్ సహాయంతో , మరో వ్యక్తి సహకారంతో ఓటు వేసేందుకు ఉత్సాహం చూపడం గమనార్హం. ముందుగానే కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీల్‌చైర్ సదుపాయం ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం అవి వృద్ధులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారులకు, సిబ్బందికి సంబంధిత సెక్టార్ అధికారులు సకాలంలో వారికి భోజన వసతి కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

## ఘర్షణలు సృష్టిచేందుకు వైసీపీ యత్నాలు



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలను వైసీపీ పార్టీ కావాలనే రాజకీయం చేసేందుకు జొన్నవాడ, పంచేడు తదితర ప్రాంతాల్లో ఘర్షణ వాతావరణం సృష్టించేలా చర్యలు చేపట్టిందని, దీనిపై ఎన్నికల అధికారులకు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఓటింగ్ శాతం ఎంత వరకు జరిగింది.. ఈవీఎం మిషన్‌లు ఎక్కడైనా మొరాయించాయా అని ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం వైసీపీ పార్టీ నాయకులు పలు ప్రాంతాల్లో కావాలనే ఈ ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారన్నారు. తాము మాత్రం ఎంతో ఓపిగ్గా , ప్రశాంతంగా జరిగేందుకు చూస్తున్నా వారు మాత్రం కవ్వింపు చర్యలు కూడా చేపట్టారన్నారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. టీడీపీ నాయకులు వేమారెడ్డి బాలకృష్ణారెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, బీజేపీ నాయకులు సుబ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కోవూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్న



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జేబీఆర్ , పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, పంచాయతీ ఆఫీస్ వద్ద ఉన్న పోలింగ్ కేంద్రాలను సోమవారం కోవూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ అధికారులను అడిగి ఓటింగ్ శాతం, తదితర విషయాలను తెలుసుకున్నారు. స్థానిక పంచాయతీ ఆఫీస్‌లో ఉన్న పోలింగ్ కేంద్రంలో వైసీపీ ఎలక్షన్ ఏజెంట్లపై టీడీపీ నాయకులు మూకుమ్మడిగా దాడి చేసినా పోలీసులు ఆశించిన మే స్పందించని విషయమై ఈ సందర్భంగా ఆయన ఎస్పైను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలు కావాలనే ప్రతిపక్ష పార్టీ ఇంత రాద్ధాంతం చేస్తుందన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు శ్రీధర్, జగదీష్ , జిల్లా వైసీపీ విభజన కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలు



**కోవూరు, మే 13 ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో ఓటర్లు బారులు తీరారని, ప్రశాంతంగా ఎన్నికలు జరుగుతున్నాయని, అయితే ఒకటి, రెండు ప్రాంతాల్లో కావాలనే అధికార పార్టీ ఘర్షణ చర్యలకు పాల్పడిందని కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను, జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి పోలింగ్ శాతం, తదితర విషయాలపై ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒక వృద్ధుడు వీల్‌చైర్‌లో ఓటింగ్‌కు వస్తుండడం చూసి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గాదిరాజు అశోక్‌కుమార్, జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, హరికుమార్‌రెడ్డి, బీజేపీ నేతలు రాజేంద్రప్రసాద్, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## స్వల్ప ఉద్రిక్తతల నడుమ బుచ్చిమండలం పోలింగ్



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో సోమవారం జరిగిన పోలింగ్ స్వల్ప ఉద్రిక్తతలకు దారి తీసింది. ఉదయం 6 గంటలకు పోలింగ్ స్టేషన్లలో మాస్‌పోలింగ్ నిర్వహించారు. అయితే పంచేడు గ్రామంలో వైసిపి,టిడిపి నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. వెంటనే రంగప్రవేశం చేసిన సిఐ హైమారావు ఇరువర్గాలను చెదరగొట్టారు. అలాగే



సాల్మాన్‌పురంలో వైసిపి,టిడిపి ఇరువర్గాల మధ్య ఉద్రిక్తతత నెలకొంది. జొన్నవాడ,నాగయగుంట గ్రామాలలో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టి ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూశారు. బుచ్చిరెడ్డిపాళెంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా దంపతులు ఓటు వేశారు. పంచేడు పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ విదానం గురించి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వివరణ అడిగి తెలుసుకున్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 70 శాతం పైన పోలింగ్ జరిగింది. ప్రజలు ఎండను కూడా లెక్క చేయకుండా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏదిఏమైనప్పటికి బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పవచ్చు.

## సంగం మండలంలో స్వల్ప ఉద్రికత్తత ..పోలింగ్ ప్రశాంతం






సంగం మే 13 ప్రభాతవార్త సంగం మండలంలో సోమవారం జరిగిన పోలింగ్ చిన్నచిన్న ఉద్రిక్తతలు నెలకున్నాయి. చెన్నవరపాడులో ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలని చెదరగొట్టారు. మాజీ మంత్రి ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ప్రజలు దూరప్రాంతాల నుండి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ రవినాయక్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

